సంచలన దినపత్రిక

# హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242






తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :76,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, శనివారం 04-04-2026


## నింగిలోకి దూసుకెళ్లిన నాసా 'ఆర్టెమిస్-II' రాకెట్..




- అంతరిక్ష పరిశోధనల్లో అమెరికా అంతరిక్ష సంస్థ మరో మైలురాయిని అధిగమించింది.
- దాదాపు 50 ఏళ్ల తర్వాత తిరిగి చంద్రుడిపైకి మానవుడిని పంపే లక్ష్యంతో చేపట్టిన 'ఆర్టెమిస్-II' మిషన్ విజయవంతంగా ప్రారంభమైంది.

అంతరిక్ష పరిశోధనల్లో అమెరికా అంతరిక్ష సంస్థ మరో మైలురాయిని అధిగమించింది.

## శత్రువు లొంగిపోయే వరకు యుద్ధం కొనసాగుతుంది: ఇరాన్



- వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు ఇరాన్ సైన్యం తీవ్రస్థాయిలో బదులిచ్చింది.
- శత్రువు లొంగిపోయే వరకు యుద్ధం కొనసాగుతుందని ఇరాన్ మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ ఖతమ్ అల్ అన్బియా ప్రకటించింది.

వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు ఇరాన్ సైన్యం తీవ్రస్థాయిలో

### 'నాపై కోపం ఉంటే నన్ను శిక్షించండి.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దు'



- హుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ వ్యవహారం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది.
- సిర్సపల్లి సమీపంలో ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని గురువారం పరిశీలించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.
- తన ప్రాణం ఉన్నంత వరకు ఇక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటును అడ్డుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

హుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ వ్యవహారం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. సిర్సపల్లి సమీపంలో ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన మిగతా 2లో

ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది

# మా సంకల్పం

**రాష్ట్రమంతటా మొదలైన గ్రామ సభలు**

**కేరళలో ఖణఖీ మేనిఫెస్టో రిలీజ్.**

**విజయన్‌కు సవాల్**

**ఉచిత బస్సు ప్రయాణం, రూ.3000 పెన్షన్**

- 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఇవాళ రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి.
- ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశం ఇచ్చారు.
- ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యిందని, ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ, సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మేం పాలకులం కాదు. సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నామని పునరుద్ఘాటించారు.
- ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.
- ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారు.





'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఇవాళ రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశం ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యిందని, ఆర్థిక సవాళ్లను మిగతా 2లో

### కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి

## చిత్తశుద్ధితో కృషి చేస్తోంది

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు 2025-26 సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత నిధులు విడుదలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.
గ్రామ పంచాయతీ నిధుల విడుదలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన..
రాజ్యసభలో బీఆర్ఎస్‌పై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు 2025-26 సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత నిధులు విడుదలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీల కోసం రూ.619.85 కోట్లు విడుదల చేయడాన్ని స్వాగతించారు మిగతా 2లో

### వ్యాపారాలు చేసే మహిళలకు వడ్డీలేని రుణాలు మంజూరు



- పలు రకాల వ్యాపారాలు చేసేందుకు ముందుకు వచ్చే మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతి మహిళ 'మహిళా సంఘాలలో' చేరాలని మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.
- వ్యాపార రంగాల్లో రాణిస్తున్న మహిళలు తమ కుటుంబాన్ని పోషించే స్థాయికి ఎదిగి ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు.

పలు రకాల వ్యాపారాలు చేసేందుకు ముందుకు వచ్చే మహిళలకు వడ్డీ లేని మిగతా 2లో

## నిర్భయంగా ఓటేయండి.. టీఎంసీని బంగాళాఖాతంలో కలపండి

**2014 నుంచి వాళ్లంతా మార్పును చూశారు: అమిత్ షా**

- పశ్చిమ బెంగాల్ ప్రజలందరూ నిర్భయంగా ఓటేయాలని, అధికార టీఎంసీని బంగాళాఖాతంలో కలపాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు.
- బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజధాని కోల్‌కతాలో బీజేపీ గురువారం నిర్వహించిన ర్యాలీలో షా ప్రసంగించారు.



పశ్చిమ బెంగాల్ ప్రజలందరూ నిర్భయంగా ఓటేయాలని, అధికార టీఎంసీని బంగాళాఖాతంలో కలపాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. బెంగాల్ అసెంబ్లీ మిగతా 2లో

### అఖిలపక్ష సమావేశానికి మోదీ గైర్హాజరు..

## ప్రధాని ఎక్కడని నిలదీసిన ఖర్గే


**సమావేశానికి ప్రధానమంత్రి ఎందుకు రాలేదు?'**

- పార్లమెంట్ వేదికగా అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం జరిగింది.
- పశ్చిమాసియా సంక్షోభంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి ప్రధాని మోదీ హాజరుకాకపోవడాన్ని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్రంగా ప్రశ్నించారు.




పార్లమెంట్ వేదికగా అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం జరిగింది. పశ్చిమాసియా సంక్షోభంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిగతా 2లో

### నాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు కృషి చేశారు



- దూరదృష్టి గల నాయకుడిగా ఆనాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబునాయుడు కృషి చేశారని, విభజన తర్వాత ఏపీకి అమరావతి రాజధానిగా సంకల్పం తీసుకుని ముందుకు సాగుతున్నారని తెలంగాణ బీజేపీ నాయకుడు, రాజ్యసభ ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు.
- అమరావతికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని, రెండు రాష్ట్రాల అభివృద్ధికి ఎన్డీయే కట్టుబడి ఉందని అన్నారు.

దూరదృష్టి గల నాయకుడిగా ఆనాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబునాయుడు కృషి చేశారని, విభజన తర్వాత ఏపీకి అమరావతి రాజధానిగా సంకల్పం తీసుకుని ముందుకు మిగతా 2లో

- స్కూల్ యూనిఫామ్ ఆర్డర్ రద్దు వెనుక మతలబు ఏంటి? టెస్కో ఆందోళన: కేటీఆర్ ప్రశ్నలు
- తెలంగాణ చేనేత సహకార సంఘానికి తెలంగాణ విద్యాశాఖ షాకిచ్చిన విషయం తెలిసిందే.
- 2026- 27 విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తుల తయారీకి ఇచ్చిన రూ.105.54 కోట్ల ఆర్డర్ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చేనేత శాఖకు లేఖ రాసింది.
- ఇప్పటికే సంక్షేమ శాఖలు రూ.200 కోట్ల విలువైన దుస్తులు, దుప్పట్ల తయారీ కోసం గడువు ముగిసినా ఆర్డర్ ఇవ్వకపోవడంతో టెస్కో ఆందోళన చెందుతోంది.
- ఈ నిర్ణయంపై తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.
- సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.
- ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలకడమేనా ప్రజా పాలన? అని ప్రశ్నించారు.

### స్కూల్ యూనిఫామ్ ఆర్డర్ రద్దు వెనుక

# మతలబు ఏంటి?

**కాజీపేట రైల్వే డివిజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయండి**

**ఇది ప్రజా ప్రభుత్వమా... లేక 'ప్రైవేట్' లిమిటెడ్ కంపెనీయా?**




తెలంగాణ చేనేత సహకార సంఘానికి తెలంగాణ విద్యాశాఖ షాకిచ్చిన విషయం తెలిసిందే. 2026- 27 విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తుల తయారీకి ఇచ్చిన రూ.105.54 కోట్ల ఆర్డర్ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చేనేత శాఖకు లేఖ రాసింది. ఇప్పటికే సంక్షేమ శాఖలు రూ.200 కోట్ల విలువైన దుస్తులు, దుప్పట్ల తయారీ కోసం గడువు ముగిసినా ఆర్డర్ ఇవ్వకపోవడంతో టెస్కో ఆందోళన చెందుతోంది. ఈ నిర్ణయంపై మిగతా 2లో

### హ్యామ్ ముసుగులో 8వేల కోట్ల స్కామ్.. రోడ్ల అభివృద్ధి పేరిట లూటీకి తెరతీసిన కాంగ్రెస్ ప్రభుత్వం




- ఆర్అండ్‌బీ నిధుల విడుదలపై నిర్లక్ష్యం
- బీఆర్ఎస్ పాలనలో 10వేల కి.మీ. రోడ్ల నిర్మాణం
- కాంగ్రెస్ హయాంలో కేవలం 112 కిలోమీటర్లే
- ట్రిపుల్ ఆర్‌పై మంత్రి ప్రకటనలు పచ్చి అబద్ధం
- సర్కార్ అక్రమాలపై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తం
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం

కొత్త రోడ్ల అభివృద్ధి పేరిట కాంగ్రెస్ రూ.8వేల కోట్ల లూటీకి తెరతీసిందని, ప్రభుత్వం తెచ్చింది హ్యామ్ మోడల్ కాదు.. పక్కా స్కామ్ మోడల్' అంటూ మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విరుచుకుపడ్డారు. మిగతా 2లో

# కేపీ వివేకానంద్‌తో ప్రసూన నగర్ సంఘం భేటీ

ప్రసూన నగర్‌లో అభివృద్ధి జోరు కొనసాగింపు..

కాలనీవాసుల ఐక్యతే పురోగతికి బలం: కేపీ వివేకానంద్..

నూతన సంఘం భేటీతో ప్రగతి దిశగా కీలక అడుగు..



**హంసకలం వార్త 3 ఏప్రిల్ 2026:** జీడిమెట్ల డివిజన్ ప్రసూన నగర్‌లో అభివృద్ధి పనులకు మరింత ఊపందించనున్నట్లు బిఆర్ఎస్ ఎల్పి విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ వెల్లడించారు. శుక్రవారం నూతన సంక్షేమ సంఘం సభ్యులు కేపీ వివేకానంద్‌ను కలిసిన సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కాలనీవాసుల ఐకమత్యమే అభివృద్ధికి ప్రధాన బలం అని పేర్కొన్న కేపీ వివేకానంద్, గత 12 ఏళ్లలో ప్రసూన నగర్‌లో కోట్ల రూపాయల నిధులతో మౌలిక వసతులు మెరుగుపరిచినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా మరింత ప్రగతి సాధించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. కాలనీ అభివృద్ధి విషయంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని ఆయన నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు బి సిద్ధులు గౌడ్, ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి జి రమేష్, కోదండ రామాలయం ఆలయ కమిటీ అధ్యక్షుడు జి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ మారయ్య బాబు, కోశాధికారి డి నాగార్జున, ముఖ్య సలహాదారుడు కె నాగేంద్రబాబు, సలహాదారులు రాయన సుబ్బారావు, నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, సాంబశివరావు, జి ఎస్ నారాయణ, నాగచంద్రా రెడ్డి, కమిటీ సభ్యులు, బ్యాంక్ కాలనీ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, కాలనీ పెద్దలు పాల్గొన్నారు. ప్రసూన నగర్‌లో అభివృద్ధి కార్యక్రమాలపై ఈ భేటీ కీలకంగా మారింది...

# రైతు భరోసా 2వ విడతకు గ్రీన్ సిగ్నల్

ఏప్రిల్ రెండో వారంలో రైతు భరోసా రెండో విడత జమ..

ఐదు ఎకరాల వరకు రైతులకు ప్రాధాన్యం..

రూ.2,650 కోట్లు సమీకరణలో ప్రభుత్వం..

నెలాఖరులోపు అన్ని విడతలు పూర్తి లక్ష్యం..



**హంసకలం వార్త 3 ఏప్రిల్ 2026:** తెలంగాణ ప్రభుత్వం రైతులకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతు భరోసా పథకంలో రెండో విడత నిధుల జమపై స్పష్టత ఇచ్చింది. మూడు దశల్లో నిధులు అందించనున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికే తొలి విడతను విడుదల చేసింది. రెండో విడత నిధులను ఏ వర్గాల రైతులకు జమ చేయనుందో ప్రభుత్వం వెల్లడించడంతో రైతుల్లో ఉత్సాహం పెరిగింది. ఏప్రిల్ రెండో వారంలోనే రైతుల ఖాతాల్లో నిధులు జమయ్యేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రైతులకు ఇచ్చిన హామీ మేరకు నిధులు అందించాలని ముఖ్యమంత్రి సమీక్షలో ఆదేశించారు. ఇందుకోసం ఆర్థిక శాఖ రూ.2,650 కోట్లను సమీకరిస్తోంది. ప్రభుత్వ ఖర్చులతో పాటు రైతు భరోసా నిధుల విడుదలకు కార్యాచరణ సిద్ధమైంది. ఈ విడతలో ఎకరానికి మించి భూమి ఉన్న రైతులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ముఖ్యంగా ఐదు ఎకరాల వరకు భూమి కలిగిన రైతులు లాభపడనున్నారు. తొలి విడతలో మార్చి 22న 70 లక్షల మంది రైతులకు రూ.3,590 కోట్లు జమ చేయగా, ఇప్పుడు రెండో విడతపై స్పష్టత రావడంతో మరింత మంది రైతులకు ఊరట కలగనుంది. మిగతా రైతులకు మూడో విడతలో నిధులు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ నెల చివరినాటికి మొత్తం చెల్లింపులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి సీజన్‌కు ఎకరానికి రూ.6 వేల చొప్పున సాయం అందిస్తున్న ప్రభుత్వం, మొత్తం పథకానికి దాదాపు రూ.9 వేల కోట్లు అవసరమని అంచనా వేసింది. నిధుల పరిమితి కారణంగా ఈసారి మూడు దశల్లో విడుదల చేస్తోంది. రెండో విడతపై స్పష్టత రావడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులకు పెద్ద ఊరట లభించనుంది.

## ఐలయ్య బర్త్‌డే వేడుకలు.. మూసాపేట్‌లో రాజకీయ సందడి





మూసాపేట్‌లో ఐలయ్య యాదవ్ బర్త్‌డే వేడుకలు

రాజేశ్వరరావు సన్మానం, సేవల ప్రశంస

**హంసకలం వార్త 3 ఏప్రిల్ 2026:** మూసాపేట్ డివిజన్‌లో బిజెపి సీనియర్ నాయకులు ఐలయ్య యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూసాపేట్ ఎల్లమ్మ ఆలయం ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు, ఐలయ్య యాదవ్‌ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఐలయ్య యాదవ్ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుంటూ బిజెపి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని రాజేశ్వరరావు అన్నారు. పార్టీ పట్ల ఆయన అంకితభావం ఇతర కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చూపుతున్న కృషి అభినందనీయమని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఐలయ్య యాదవ్ మంచి ఆరోగ్యంతో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.


## కూకట్‌పల్లి రామాలయంలో 108 కలశాభిషేకం


108 కలశాలతో ఘన అభిషేకం... భక్తుల రద్దీ..

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు..

ప్రాంత శ్రేయస్సు కోసం ప్రార్థనలు, తీర్థ ప్రసాదం పంపిణీ..







**హంసకలం వార్త 3 ఏప్రిల్ 2026:** కూకట్‌పల్లి రామాలయంలో శుక్రవారం జరిగిన 108 కలశాలతో అభిషేకం పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమం భక్తి వాతావరణాన్ని నెలకొల్పింది. పూజలో భాగంగా 108 కలశాలతో అభిషేకం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై దర్శనం చేసుకున్నారు. ఎమ్మెల్యే దేవాలయ అభివృద్ధి, ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, కూకట్‌పల్లి ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు..

## చలివేంద్రంలో మానవత్వం

చలివేంద్రం...మానవత్వపు మహాదానం..

ఒక గ్లాస్ నీరు...ప్రాణానికి ఊపిరి..

నిస్వార్థ సేవ...నిజమైన మానవత..

నీటి దానం...సమానత్వానికి నిదర్శనం..





**హంసకలం వార్త । 3 ఏప్రిల్ 2026:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మానవత్వాన్ని ప్రతిబింబించే చలివేంద్రం ప్రారంభం ప్రాధాన్యం సంతరించుకుంది. నల్లగండ్ల పరిధిలో హిమ సాయి నివాస సముదాయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. స్థానిక నాయకులు, నివాస సముదాయం సభ్యులు పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా వి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ దాహంతో ఉన్న వారికి నీరు అందించడం కంటే గొప్ప దానం లేదని పేర్కొన్నారు. ఒక గ్లాస్ నీరు అందించడం ద్వారా ఒక ప్రాణానికి జీవం పోసినట్లే అని చెప్పారు. మన సంప్రదాయాల్లో నీటి దానానికి ఉన్న ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, ఈ సేవలో స్వార్థం ఉండదని స్పష్టం చేశారు. అలాగే కులం, మతం, వర్గం అనే తేడాలు లేకుండా అందరికీ సమానంగా నీరు అందించడం ద్వారా సమానత్వ భావన బలపడుతుందని అన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న ఈ సమయంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, డి రాజు, కిరణ్, శ్రీనివాస్, మల్లికార్జున్ యాదవ్, కనకమామిడి నరేందర్ గౌడ్, రాములు గౌడ్, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భక్తి తరంగంలో మండల పూజలు





పూజలతో డివిజన్‌లో భక్తి వాతావరణం..

బీఆర్ఎస్ నేతల ఆధ్యాత్మిక సందడి..

ఆధ్యాత్మికతపై జైహింద్ సందేశం హైలైట్..

అన్నదానంతో సేవా కార్యక్రమం..

**హంసకలం వార్త, 3 ఏప్రిల్ 2026:** మండల పూజ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడగా, బీఆర్ఎస్ యువ నాయకుడు కొలుకుల జైహింద్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంత జీవనం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పంచముఖ ఆంజనేయస్వామి కృపతో డివిజన్ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పాపయ్య గౌడ్, మల్లారెడ్డి, నరేందర్ రాజు, వెంకటేష్, వినోద్, రాయి విఘ్నేష్, సందీప్, జైపాల్ రెడ్డి, ఆంజనేయులు, మైలారం రాజు, శ్రావణి, రాఘవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. భక్తి జ్వాలల మధ్య జరిగిన ఈ కార్యక్రమం డివిజన్‌లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది..

# 64 ఏళ్ల న్యాయ విద్యార్థికి వాకర్స్ సంఘం సన్మానం

## డాక్టర్ అతీఖ్ అహమద్ కృషికి అభినందనల వెల్లువ



వనపర్తి బ్యూరో **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 03 -26:** హైదరాబాద్ శివరాంపల్లిలో హృదయా లను తాకిన ఒక స్ఫూర్తి దాయక ఘట్టం చోటు చేసుకుంది. 64 ఏళ్ల వయసులో కూడా విద్యపై ఆసక్తిని కోల్పోకుండా న్యాయ శాస్త్ర విద్య ను, కాలేజి వెళ్లి , చదువుతున్న డాక్టర్ అతీఖ్ అహమద్ ని సీనియర్ సిటిజన్స్ వాకర్స్ సంఘం ఘనంగా సత్కరించి, సన్మానించింది. 35 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో వేలాది మంది విద్యార్థుల జీవితాలను మలిచి ఆదర్శ గురువుగా, రిటైర్డ్ హెడ్‌మాస్టర్‌గా ఖ్యాతి గడించిన ఆయన సేవలు ఇప్పటికే సమాజంలో చిరస్థాయిగా నిలిచాయి. గురువుగా తన బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత కూడా చదువు అనేది ఎప్పటికీ ఆగదు. విద్యాభ్యాసం, నిరంతర ప్రక్రియ అనే నమ్మకంతో ఇప్పుడు లా విద్యను అభ్యసించడం అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఇటీవల జరిగిన సెమిస్టర్ పరీక్షలు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ సంఘం సభ్యులు పూలమాలలతో, శాలువాతో ఆయనను సత్కరించి అభినందనల జల్లులు కురిపించారు. ఒకప్పుడు వేలాది మంది పిల్లలకు అక్షరజ్ఞానం నేర్పిన గురువు వారి భవిష్యత్తును వెలుగులోకి తీసుకువచ్చిన మార్గదర్శి ఇప్పుడు అదే గురువు, మళ్లీ విద్యార్థి పాత్రలోకి మారడం--- ఇది కేవలం వార్త కాదు ఇది ఒక జీవంతమైన స్ఫూర్తి! పూలమాల వేసిన ప్రతి చేతిలో గౌరవం కనిపించింది. శాలువా కప్పిన ప్రతి క్షణంలో ప్రేమ నిండింది. అభినందించిన ప్రతి మాటలో కృతజ్ఞత వెల్లివిరిసింది. వయసు కేవలం సంఖ్య మాత్రమే నేర్చుకోవాలనే తపన ఉంటే ఎప్పుడైనా కొత్త ప్రయాణం మొదలవుతుంది. నన్ను ప్రేమపూరిత - ఆప్యాయత తో సన్మానంచిన వారికి హృదయపూర్వక ధన్యవాదాలు అని అతీఖ్ చెప్పిన మాటలు అక్కడున్న వారందరినీ భావోద్వేగానికి గురిచేశాయి. డాక్టర్ అతీఖ్ అహమద్ జీవితం ఒక గొప్ప సందేశం ఇస్తోంది జ్ఞానం కోసం చేసే ప్రయాణానికి ఎప్పుడూ ముగింపు ఉండదు. ఈ ఘన సన్మానం కేవలం ఒక వ్యక్తిని గౌరవించడం మాత్రమే కాదు. విద్యకు, కృషికి, నిరంతర అభ్యాసానికి ఇచ్చిన గౌరవం. ఒకప్పుడు వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన గురువు ఇప్పుడు అదే గురువు మళ్లీ విద్యార్థిగా మారడం ఇది కేవలం సంఘటన కాదు ఇది ఒక స్ఫూర్తి గాథ! ఈ కథలో అసలు మలుపు ఇక్కడే చిన్నప్పుడు తన శిష్యుడైన తెలంగాణ హైకోర్టు సీనియర్ అడ్వకేట్ సత్తూరు రాఘవేందర్ గౌడ్ పరపతి, పేరు ప్రతిష్టలు చూసి నా శిష్యుడు ఇంత గొప్ప స్థాయికి ఎదిగాడు నేను కూడా , లాయర్ కావాలని, న్యాయం కోసం పనిచేయాలి అనే ఆలోచన ఆయనలో మేల్కొంది. శిష్యుడే... గురువుకు స్ఫూర్తిగా మారాడు! బాధితులకు న్యాయం చేయాలని సమాజానికి మరింత సేవ చేయాలని ఆ మహత్తర లక్ష్యంతో డాక్టర్ అతీఖ్ అహమద్ న్యాయ విద్యలో చేరి, తన గమ్యస్థానం వైపు ధైర్యంగా అడుగులు వేస్తున్నారు. ఈ అడుగులు అతీఖ్ ని విజయ తీరానికి చేర్చాలని సంఘ సభ్యులు అభిలషించారు.

## జై శ్రీమన్నారాయణ భక్త బృందం ఆధ్వర్యంలో లలితా సహస్ర పారాయణం



రాజాపేట, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 03 -26:** రాజపేట మండల కేంద్రంలోని భోగ లత నివాస గృహంలో పౌర్ణమి సందర్భంగా గురువారం రాత్రి సామూహిక పారాయణ కార్యక్రమం నిర్వహించారు. జై శ్రీమన్నారాయణ భక్త బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. లలిత సహస్ర పారాయణం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సహస్ర పారాయణం, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు సామూహికంగా నిర్వహించారు. అనంతరం మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. జై శ్రీమన్నారాయణ భక్త బృందం తో పాటు పలువురు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి పౌర్ణమి రోజున సాయంత్రం కోరిన భక్తురాలి ఇంట్లో పారాయణం కొనసాగిస్తున్నారు. వీరి ఆధ్యాత్మిక సేవలను పలువురు ప్రశంసించారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



మంచిర్యాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 03 -26:** మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు గా పేరు తెచ్చుకున్న వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఆయన ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యపేట తాలూకాలోని సూర్యాపేట కడవెండి గ్రామంలో జన్మించారు. గొల్ల కురుమ వర్గానికి చెందిన యువకుడిగా భూస్వాముల రజాకర్ల అక్రమ కట్టుబాటు వ్యవస్థలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసిన యువ నాయకులలో ఒకరన్నారు. రైతాంగ పోరాటంలో నిజాం రాజ్యకాలంలో దేశ్ముఖ్ జమీందారుల దోపిడి రజాకార్ల వ్యవస్థ కారణంగా తెలంగాణ రైతాంగం తీవ్రంగా బాధపడుతున్న సమయంలో సాయుధ పోరాట ఉద్యమం ఊపిరి పోసుకుంది. కొమురయ్య కడవెండి పరిసర గ్రామాల్లో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో రైతు ప్రజాసంఘాలను ఏర్పరిచి వెట్టి చాకిరి అధిక పన్నులకు వ్యతిరేకంగా ఉద్యమాలను ముందుండి నడిపారు. ఇలాంటి యోధుడికి రాష్ట్ర ప్రభుత్వం సరైన గుర్తింపు ఇవ్వాలి హైదరాబాదులోని ట్యాంక్ బాండ్ పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే మంచిర్యాల జిల్లా కేంద్రంలో కూడా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీసీ హక్కుల పోరాట సమితి తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్రె లచ్చన్న, చంద్రగిరి చంద్రమౌళి, గోలివాడ నర్సింహులు, కీర్తి రవి, వేముల అశోక్, అంకం సతీష్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



మంచిర్యాల, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 03 -26:** నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం యువతకు మార్గదర్శకమని తెలిపారు. దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం విరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాల సంక్షేమ అధికారులు, యాదవ, కురుమ కుల సంఘాల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలోని మిరాకిల్ ప్రేయర్ చర్చ్ లో గుడ్ ఫ్రైడే వేడుకలు



**రాజాపేట హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 03 -26:** రాజపేట మండల కేంద్రంలోని మిరాకిల్ ప్రేయర్ చర్చ్ లో శుక్రవారం రోజున గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రార్థనలు, కృతజ్ఞత స్తుతులు, స్తోత్రయాగములు కీర్తనలతో, ఉపవాసములతో ప్రభువును ఆరాధించారు. అనంతరం దివ్య సందేశం అందించారు. సర్వ మానవాళి పాప పర్యార్థం, లోక కళ్యాణం కొరకు సృష్టికర్త అయిన దేవుడు నశించిపోయిన మానవుల కొరకు కన్య గర్భమందు జన్మించి యజ్ఞ పురుషుడిగా బలి పశువుగా వధింపబడు, వధకు తేబడు గొర్రె పిల్ల వలె సిలువ వేయబడి ఆయన మూడున్నర సంవత్సరాల సేవా పరిచర్యలో అనేక దివ్య సందేశాలు ప్రపంచానికి ఇచ్చి చివరిగా సిలువ మీద ఏడు మాటల సందేశం ఇచ్చారు. సందేశం గూర్చి క్రైస్తవ భక్తులకు సాక్షి పాత్ర మినిస్ట్రీ మిరాకిల్ ప్రేయర్ చర్చి సంఘ వ్యవస్థాపకులు బ్రదర్ జి, పాల్ రెడ్డి ఇట్టి ఏడు మాటల వివరణ అందించారు పాస్టర్ సురేష్ ప్రార్థనలతో, తదుపరి పండ్లు పలహారములు కూల్ డ్రింక్స్ అందజేశారు. కొందరు 40 రోజుల ఉపవాస ప్రార్థన ముగించుకున్నారు. అనేక క్రీస్తు భక్తులు పాల్గొన్నారు. భక్తులైన వారిలో ముఖ్యులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎస్తేరు, లోదియా, రూతు, పరిమళ నయోమి, దివ్య, షారోను జక్కయ్య, జకరయ్య, యోబు, సుధారాణి, హేమలత, కరుణ దేశ రాష్ట్ర గ్రామాల నాయకుల అధికారుల క్షేమ జీవితం కొరకు ప్రార్థించారు.

## చర్లపల్లిలో అట్టహాసంగా శ్రీరాం బేకరీ ఫుడ్స్ ప్రారంభం




**రాజాపేట, హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 03 -26:** మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ బేకరీ ఫౌండర్ కట్కూరి సుధా విజయ్ కుమార్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో చర్లపల్లిలో నెలకొల్పిన శ్రీరామ్ బేకరీ ఫుడ్ స్వీట్ ను శుక్రవారం మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ రామ్మోహన్ లు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబంలో పుట్టిన విజయకుమార్ రెడ్డి హైదరాబాద్ నగరంలో శ్రీరామ్ బేకరీ ఫౌండర్ గా వ్యాపారంలో రాణించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విజయ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మల్లాపురం మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, నాయకులు గిరెడ్డి ముకుంద రెడ్డి, రాజాపేట మాజీ వైస్ ఎంపీపీ రాపోలు రేణుక రామిరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి రాపోలు కవితా తిరుపతిరెడ్డి, బిజెపి మండల నాయకులు గిరెడ్డి జితేందర్ రెడ్డి, గిరెడ్డి దామోదర్ రెడ్డి, కట్కూరి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# రిలీజ్ డేట్ మారడం వల్ల 'పెద్ది' కి నష్టమేంటీ?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ 'పెద్ది'. బుచ్చిబాబు డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన పాటలు సినిమాపై అంచనాల్ని పెంచేసి అభిమానుల్లో సరికొత్త జోష్‌ని నింపాయి. ముందు మార్చి 26న రిలీజ్ కావాల్సిన ఈ మూవీని పవర్ స్టార్ పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' కారణంగా వాయిదా వేశారు. ఫైనల్‌గా ఏప్రిల్ 30న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. అయితే ఈ రోజున కూడా రావడం లేదని, జూన్‌కు వాయిదా పడిందని, జూన్ 26న ఈ మూవీని రిలీజ్ చేస్తున్నారని ప్రచారం మొదలైంది. రీసెంట్‌గా కిరణ్ అబ్బవరం నటించిన -చెన్నై లవ్ స్టోరీ- ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మాత ఎస్‌కెఎన్ పెద్ది రిలీజ్ డేట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జూన్ 26న మా సినిమాని రిలీజ్ చేయాలనుకున్నామని, అయితే అదే రోజున -పెద్ది- రిలీజ్ ఉందని సాయి రాజేష్ చెప్పారని, మా సినిమా రిలీజ్ డేట్‌ని త్వరలో ప్రకటిస్తామని చెప్పడంతో అసలు చర్చ మొదలైంది. ధురంధరుడి పై తెలుగు డైరెక్టర్ ఇంట్రెస్టింగ్ పోస్ట్! దీనిపై నెట్టింట చర్చ జరుగుతున్న వేళ ఎస్‌కెఎన్ స్పందించారు. తాను పొరబడ్డానని, -చెన్నై లవ్‌స్టోరీ-ని ఎప్పుడు రిలీజ్ చేద్దాం- అని సాయి రాజేష్ అడిగితే -పెద్ది-ని జూన్ 26న రిలీజ్ చేస్తున్నట్టుగా ట్వీట్‌లు కనిపిస్తున్నాయి. అందుకే ఆ మేకర్స్ ప్రకటించే వరకు నువ్వు మన సినిమా రిలీజ్ డేట్ ప్రకటించకు- అన్నారు. నేను ఫంక్షన్ హడావిడిలో ఉండి పెద్ది రిలీజ్ డేట్ ఫిక్స్ చేశారేమో అనుకుని ఆ డేట్‌కి చెన్నై లవ్‌స్టోరీ రాదని చెప్పా- అంటూ కవర్ చేసుకునే ప్రయత్నం చేశారు. ఎప్పుడంటే? ఈ నేపథ్యంలోనే -పెద్ది- రిలీజ్ డేట్ మారితే నష్టమేంటీ? అనే చర్చ మొదలైంది. గతంలో బాహుబలి-బాహుబలి 2', 'ఆర్ ఆర్ ఆర్' వంటి భారీ పాన్ ఇండియా సినిమాల రిలీజ్ డేట్‌లు చాలా సార్లు వాయిదా పడి ఫైనల్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చాయి. అద్భుతమైన విజయాల్ని సొంతం చేసుకున్నాయి. -పెద్ది- కూడా అంతే అని అభిమానులు నెటిజన్‌లు అభిప్రాయపడుతున్నారు. అయితే సినిమా రిలీజ్ వాయిదా పడితే కొంతలో కొంత చిన్న సినిమాలు, టైర్ టు హీరోల చిత్రాలకు మాత్రం కొంత ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతుంది. సల్మాన్ సరసన   దిల్ రాజు బిగ్ ప్లాన్ -పెద్ది-కి డైరెక్ట్‌గా కలిగే నష్టం ఏంటంటే పాటలతో వచ్చిన క్రేజ్ కొంత వరకు తగ్గుతుంది. ఇక ఇతర సినిమాల విషయానికి వస్తే పెద్ది వస్తుందా? అని ముందడుగేసే చిన్న సినిమాలు,టైర్ 2 హీరోల చిత్రాలు ప్రమోషన్స్ చేసుకుని తీరా రాదనుకున్న సినిమా వచ్చేస్తుందంటే మళ్లీ తమ సినిమాలని వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. అంతే కాకుండా అప్పటి వరకు చేసిన ప్రమోషనల్ ఖర్చు అంతా వృధా అవుతుంది. దీని వల్ల చిన్న చిత్రాల, టైమ్ 2 సినిమాల మేకర్స్ చాలా వరకు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇదంతా జరగొద్దంటే -పెద్ది- రిలీజ్ విషయంలో మేకర్స్ పూర్తి క్లారిటీతో నిర్ణయం తీసుకుని ఈ రోజునే పక్కాగా వస్తున్నామని ప్రకటిస్తే ఎవరికి ఎలాంటి నష్టం ఉండదు.





## ధురంధరుడి పై తెలుగు డైరెక్టర్ ఇంట్రెస్టింగ్ పోస్ట్!

రణవీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ -ధురంధర్ 2- ప్రపంచ వ్యాప్తంగా వసూళ్ల ప్రభంజనం సృష్టిస్తోంది. విడుదలైన 12 రోజుల్లోనే చాలా వరకు రికార్డుల్ని సమం చేస్తూ సంచలనాల దిశగా పయనిస్తోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్‌గా రూ.1400 కోట్ల మైలురాయిని చేరుకుని ఫస్ట్ పార్ట్ వసూళ్లని క్రాస్ చేసింది. ఈ స్థాయి వసూళ్లతో -ధురంధర్ 2- అత్యధిక వసూళ్లని రాబట్టిన ఇండియన్ సినిమాల్లో నాలుగవ స్థానాన్ని సొంతం చేసుకుంది. రానున్న రోజుల్లో దీని స్పీడు చూస్తుంటే ఫస్ట్ ప్లేస్‌కు చేరుకోవడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఓ పక్క వసూళ్ల వర్షం కురిపిస్తున్న ఈ సినిమాపై ప్రాపగాండ మూవీ అంటూ ప్రచారం మొదలైంది. పలువురు కోలీవుడ్ డైరెక్టర్లు ఈ సినిమాపై తమ అక్కసుని వెళ్లగక్కుతూ నెట్టింట విమర్శలకు గురవుతున్నారు. సినిమా రిలీజ్ దే నుంచి టాలీవుడ్ స్టార్స్, స్టార్ డైరెక్టర్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కోలీవుడ్‌కు చెందిన స్టార్స్ కూడా ప్రశంసలు కురిపించినా వెట్రిమారన్, పా. రంజిత్ లాంటి దర్శకులు మాత్రం ఈ సినిమాపై విషం చిమ్ముతూ విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడంటే? రీసెంట్‌గా ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపిసకతూనే ప్రాపగాండ అంటూ ప్రచారం చేస్తున్న వారికి చురకలు అంటించారు. అలాంటి వారిని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదంటూ లైట్ తీసుకున్నారు. దర్శకుడు ఆదిత్యధర్‌తో పాటు హీరో రణ్ వీర్ సింగ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సినిమాని విమర్శించే వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానంటూ వ్యాంగ్యాస్త్రాలు సంధించారు. దీంతో అనుపమ్ ఖేర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. దిల్ రాజు బిగ్ ప్లాన్ ఇదిలా ఉంటే తెలుగు స్టార్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించారు. సోషల్ మీడియా ఇన్ స్టా వేదికగా స్టోరీస్‌లో సినిమాపై స్పందిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. -ధురంధర్ 2- ప్రారంభంలో.., ముగింపులో ఆదిత్యధర్ ప్రతిభ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. యాక్షన్, పేలుళ్లకు అతీతంగా తల్లి కౌగిలి, ఆ కౌగిలి కోసం పడే ఆరాటం మనసును తాకుతాయి. రణ్‌వీర్ సింగ్ ఎప్పుడూ తన పాత్రలలో లీనమైపోతాడు. ఎప్పటికప్పుడు తన ప్రమాణాలను పెంచుతూనే ఉంటాడు. భారత దేశంలో అత్యధిక వసూళ్లని సాధించిన చిత్రంగా నిలిచినందుకు చిత్ర బృందానికి ప్రత్యేక అభినందనలు- అని షేర్ చేశారు. దీనికి సంబంధించిన ఇన్ స్టా పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. నాగ్ అశ్విన్ ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కల్కి 2-ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం దీనికి సంబంధించిన షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. ప్రభాస్‌కు సంబంధం లేకుండా జరిగే కీలక ఘట్టాలను అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్‌లపై చిత్రీకరిస్తున్నారు. ప్రభాస్ కూడా ఈ షూట్‌లోకి ఎంటరయ్యాడు. పార్ట్ 1కి మించి పార్ట్ 2 ఉంటుందని, అసలు కథ అంతా ఇందులోనే ఉందని తెలుస్తోంది.



## ప్రభాస్‌తో మళ్లీ అదే సమస్య...!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గత ఏడాది ఒక్క సినిమాను విడుదల చేయలేక పోయాడు, అయితే ఈ ఏడాది ఆరంభంలోనే రాజా సాబ్ సినిమాతో వచ్చాడు. మారుతి దర్శకత్వంలో రూపొందిన రాజాసాబ్ సినిమా డిజాస్టర్‌గా నిలిచిన విషయం తెల్సిందే. గత ఏడాది లోటును ఈ ఏడాది రెండు సినిమాలతో భర్తీ చేయాలని ప్రభాస్ అనుకున్నాడు. గత పదేళ్లుగా ప్రభాస్ ఏడాదికి రెండు సినిమాల చొప్పున చేయాలి అనుకుంటున్నట్లుగా చెప్పుకొచ్చాడు. కానీ ప్రతి సారి ఏదో ఒక కారణంతో సినిమాలు వాయిదా పడటం, షూటింగ్ ఆలస్యం కావడం జరుగుతుంది. ఈ ఏడాదిలో ఫౌజీ సినిమాతో ప్రభాస్ రావాలనే పట్టుదలతో ఉన్నాడు. ఒక వైపు ఫౌజీ సినిమాను చేస్తూనే మరో వైపు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ సినిమాను మొదలు పెట్టాలని ప్రభాస్ అనుకున్నాడు. కానీ అలా జరిగే పరిస్థితి లేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

**స్పిరిట్ మూవీ షూటింగ్...**

ప్రభాస్ గత ఏడాది నుంచి స్పిరిట్ సినిమా షూటింగ్‌ను హోల్డ్‌లో పెడుతూ వచ్చాడు. ఇప్పుడు ప్రభాస్ తన దృష్టిని ఫౌజీ పై పెట్టాడు. స్పిరిట్ సినిమా కోసం సందీప్ వంగ బల్క్ డేట్లు కావాలని కోరాడని, అందుకు ప్రభాస్ ఓకే చెప్పాడని ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే ఫౌజీ షూటింగ్ పూర్తి అయితే తప్ప ఇప్పుడు ప్రభాస్ బల్క్ డేట్లు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే స్పిరిట్ సినిమా మొదలు పెట్టడానికి ఇంకా చాలా సమయం పడుతుందని సమాచారం అందుతోంది. ప్రభాస్‌తో ఏ సినిమా మొదలు పెట్టినా ఇదే పరిస్థితి అంటూ ఇండస్ట్రీలో కొందరు చెవులు కొరుక్కుంటున్నారు. ఎక్కువ సినిమాలు కమిట్ కావడం, వాటికి సరైన సమయంలో డేట్లు ఇవ్వలేక పోవడం అనేది ప్రభాస్‌కి కామన్ అయ్యింది అంటూ కొందరు విమర్శలు చేస్తున్నారు. సందీప్ వంటి దర్శకుడిని దాదాపుగా రెండేళ్లు ఖాళీగా కూర్చోబెట్టిన ఘనత ప్రభాస్ కి దక్కిందని మరికొందరు ట్రోల్ చేస్తున్నారు. బాలీవుడ్‌లో యానిమల్ తర్వాత...యానిమల్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో ముఖ్యంగా బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తన తదుపరి సినిమాను ఎప్పుడో ప్రకటించాడు. ఆయన ప్రభాస్‌తో కాకుండా మరో హీరోతో తన తదుపరి సినిమాను ప్రకటించి ఉంటే కచ్చితంగా ఇప్పటి వరకు ఆ సినిమా విడుదల అయ్యి ఉండేది అనేది ప్రతి ఒక్కరూ అంటున్న మాట. ప్రతిభావంతుడు అయిన సందీప్ వంగ ఏడాదికి ఒక సినిమా చేస్తే ఇండస్ట్రీ బాగుంటుంది. అలాంటి దర్శకుడు ఇప్పుడు ప్రభాస్ వలలో చిక్కడంతో అటు పోలేక, ఇటు రాలేక అన్నట్లుగా పరిస్థితి మారింది. సందీప్ తో సినిమా అంటే డజను మంది పెద్ద హీరోలు రెడీగా ఉన్నారు. అయినా కూడా సందీప్ మాత్రం ప్రభాస్ కోసం దాదాపు రెండేళ్లుగా ఎదురు చూస్తున్నాడు. ప్రభాస్ తో సినిమా చేయాలి అనుకుంటే ఆ దర్శకుడు కనీసం రెండేళ్లు ఎదురు చూడాల్సిందే అని మరోసారి నిరూపితం అయిందని టాక్.

**ఈ ఏడాదిలోనే ప్రభాస్ ఫౌజీ...**


ప్రభాస్ వరుస సినిమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకున్నప్పటికీ ఆయన చుట్టూ ఉన్న పరిస్థితులు అనుకూలించడం లేదు. అందుకే ప్రభాస్ మరోసారి స్పిరిట్ సినిమా షూటింగ్ ను వాయిదా వేసే పరిస్థితి ఏర్పడింది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ఫౌజీ సినిమాను మరో రెండు మూడు నెలల్లో పూర్తి చేసి అప్పుడు స్పిరిట్ సినిమాకు ప్రభాస్ డేట్లు ఇచ్చే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తుంది. ఆ విషయంలో మరింత స్పష్టత రావాల్సి ఉంది. ప్రభాస్ సినిమాలు ఫ్లాప్ అయినా... ఆయన సినిమాలు కమర్షియల్‌గా నిరాశ పరచినా క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గదు. ప్రభాస్ సినిమా రాబోతుంది అంటే దేశ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు, ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. అందుకే ఇప్పుడు ఫౌజీ, స్పిరిట్ సినిమాల కోసం దేశ వ్యాప్తంగా ఉన్న సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఫౌజీ 2026 లో విడుదల కానుండగా, స్పిరిట్ మూవీని 2027 లో విడుదల చేస్తామని అన్నారు. ఇంకా షూటింగ్ ప్రారంభం కాలేదు కనుక విడుదల విషయంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరో రెండు సినిమాలు కూడా ప్రభాస్ నుంచి రావాల్సి ఉన్నాయి. అవి ఎప్పుడు వస్తాయి అనేది క్లారిటీ లేదు.




## మలయాళంలోకి అనుష్క ఎంట్రీ.. 'కథనార్' ట్రైలర్ రిలీజ్!


'బాహుబలి' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న స్వీటీ అనుష్క శెట్టి, ఇప్పుడు మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. జయసూర్య హీరోగా నటిస్తున్న ఫాంటసీ థ్రిల్లర్ 'కథనార్' చిత్రంతో ఆమె మాలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతున్నారు. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నప్పటికీ, తెలుగు ప్రేక్షకులకు మాత్రం కొన్ని సందేహాలను మిగిల్చింది. అనుష్క 50వ సినిమా కావడంతో ఫ్యాన్స్ ఈ ప్రాజెక్ట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆ విశేషాలేంటో చూద్దాం. ట్రైలర్‌లో అనుష్క మెరుపులు: దాదాపు రెండేళ్ల గ్యాప్ తర్వాత అనుష్క వెండితెరపై కనిపించబోతుండటంతో 'కథనార్' ట్రైలర్ కోసం అందరూ ఎదురుచూశారు. అయితే, చిత్ర యూనిట్ విడుదల చేసిన ట్రైలర్‌లో అనుష్క కేవలం రెండు మూడు షాట్స్‌కే పరిమితం కావడం అభిమానులను కొంచెం నిరాశకు గురిచేసింది. విజువల్స్ పరంగా సినిమా చాలా రిచ్‌గా కనిపిస్తోంది. హారర్, ఫాంటసీ ఎలిమెంట్స్‌తో కూడిన మేకింగ్ హాలీవుడ్ స్థాయిలో ఉంది. అనుష్క లుక్స్ బాగున్నప్పటికీ, ఆమె పాత్ర నిడివి ఎంతవరకు ఉంటుందోననే ఇండస్ట్రీలో చర్చ మొదలైంది. అర్థం కాని తెలుగు డబ్బింగ్: మలయాళంలో రూపొందిన ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో కూడా భారీగా రిలీజ్ చేస్తున్నారు. అయితే, తెలుగు ట్రైలర్‌లో వాడిన పదాలు సగటు ప్రేక్షకుడికి అంతగా అర్థం కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. డబ్బింగ్ విషయంలో మరింత జాగ్రత్త తీసుకుంటే బాగుండేదనిపిస్తోంది. కంటెంట్ పరంగా ఒక మంత్రగాడి కథలా అనిపిస్తున్నా, కాన్సెప్ట్ క్లియర్‌గా అర్థం కాకపోవడం ఒక మైనస్. కేవలం విజువల్స్ చూసి సినిమాను అంచనా వేయడం కష్టంగా మారింది. ూశ్రీంశీ =ఖుఁ - మరో టాలీవుడ్ హీరో పెళ్లి.. ఎప్పుడంటే? అనుష్క కెరీర్‌లో మైలురాయి: అనుష్క శెట్టికి ఇది 50వ చిత్రం కావడం విశేషం. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'తో ఫర్వాలేదనిపించినా, గతేడాది వచ్చిన 'ఘాటీ' డిజాస్టర్‌గా మిగిలింది. దీంతో ఈ మలయాళ చిత్రం ఆమెకు చాలా కీలకంగా మారింది. జయసూర్యతో పాటు ప్రభుదేవా, వినీత్ వంటి పేరున్న నటులు ఉండటం ఈ సినిమాకు ప్లస్ పాయింట్. రోజిన్ థామస్ దర్శకత్వంలో వస్తున్న ఈ పీరియడ్ డ్రామా అనుష్కకు పూర్వవైభవం తెస్తుందని ఆమె ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు.   దిల్ రాజు బిగ్ ప్లాన్ ప్రస్తుతం వదిలిన ట్రైలర్ ప్రకారం 'కథనార్' జూలై లేదా ఆగస్టు నెలల్లో థియేటర్లలోకి వచ్చే అవకాశం ఉంది. మలయాళంలో ఇలాంటి భారీ బడ్జెట్ ఫాంటసీ సినిమాలు అప్పుడప్పుడు వస్తుంటాయి. అనుష్క క్రేజ్ ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో మంచి ఓపెనింగ్స్ తెచ్చే ఛాన్స్ ఉంది. మరి ఈ 50వ సినిమాతో అనుష్క మళ్ళీ బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతుందో లేదో చూడాలి. ఏదేమైనా స్వీటీని మళ్ళీ వెండితెరపై చూడటం కోసం ప్రేక్షకులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు!

## సల్మాన్ సరసన లేడీ సూపర్ స్టార్..




బాలీవుడ్ భాయ్‌జాన్ సల్మాన్ ఖాన్, తెలుగు దర్శకుడు వంశీ పైడిపల్లి కలయికలో రాబోతున్న క్రేజీ ప్రాజెక్ట్ ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై 63వ సినిమాగా (ాఎజ63) దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. నిన్ననే ఈ ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన రాగా, అప్పుడే ఈ సినిమాకు సంబంధించిన మరో భారీ అప్‌డేట్‌ను చిత్ర యూనిట్ బయటపెట్టింది. ఈ క్రేజీ యాక్షన్ డ్రామాలో హీరోయిన్ ఎవరనే సస్పెన్స్‌కు మేకర్స్ తెరదించారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో కొత్త రకం కథల ట్రెండ్ నడుస్తోంది. ఈ నేపథ్యంలో వంశీ పైడిపల్లి లాంటి కమర్షియల్ దర్శకుడు సల్మాన్ ఖాన్ స్టార్ ఇమేజ్‌ను ఎలా వాడుకుంటారనే చర్చ జరుగుతోంది. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా, సినిమాలో ఫీమేల్ లీడ్ పాత్రకు కూడా చాలా ప్రాధాన్యత ఉందని సమాచారం. అందుకే ఈ పాత్ర కోసం ఏరికోరి ఒక పాపులర్ స్టార్‌ను ఎంపిక చేశారు. ఈ సినిమాలో సల్మాన్ సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార నటించబోతున్నారు.?నయనతార ఇప్పటికే షారుఖ్ ఖాన్ 'జవాన్' సినిమాతో బాలీవుడ్ ఆడియన్స్‌కు బాగా దగ్గరయ్యారు. ఇప్పుడు సల్మాన్ ఖాన్‌తో నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్ రేంజ్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లింది. వంశీ పైడిపల్లి తన సినిమాల్లో హీరోయిన్ల పాత్రలను చాలా హుందాగా, పవర్‌ఫుల్‌గా డిజైన్ చేస్తారనే పేరుంది. అందుకే నయనతార లాంటి టాలెంటెడ్ నటి ఈ ప్రాజెక్టులోకి రావడం సినిమాకు పెద్ద బలం అని చెప్పొచ్చు. సల్మాన్ నయన్ కాంబినేషన్ వెండితెరపై ఎలా ఉంటుందో చూడాలని ఫ్యాన్స్ అప్పుడే ఆసక్తి చూపిస్తున్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ నుంచి ప్రారంభం కానుంది.   ఒక తెలుగు నిర్మాత, తెలుగు దర్శకుడు కలిసి బాలీవుడ్ టాప్ స్టార్‌ను హ్యాండిల్ చేయడం స్పెషల్. దిల్ రాజు తన మార్క్ మేకింగ్‌తో బాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తారో చూడాలి. నటీనటుల ఎంపికలోనే ఇంతటి జాగ్రత్తలు తీసుకుంటున్నారంటే, కథ విషయంలో కూడా మేకర్స్ చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నట్లు కనిపిస్తోంది. ?ఇక సల్మాన్ నయనతార కాంబినేషన్ ఈ సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచేసింది చేసింది. రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్ట్ నుంచి మరిన్ని ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ వచ్చే అవకాశం ఉంది.

## ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్న టోవినో థామస్.. కారణం ఏంటంటే?



యంగ్ టైగర్ ఎన్టీఆర్, సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న ప్రాజెక్ట్‌లో ( 'డ్రాగన్' వర్కింగ్ టైటిల్) మలయాళ స్టార్ హీరో టోవినో థామస్ ఒక కీలకమైన పాత్రలో నటించబోతున్నారంటూ గత కొంతకాలంగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలపై స్పందిస్తూ.. తాను ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు తెలిపాడు టోవినో థామస్. తన తాజా మలయాళ చిత్రం 'పళ్లిచట్టాంబి' ప్రమోషన్స్‌లో పాల్గొన్న టోవినో థామస్ 'డ్రాగన్' సినిమాలో తాను నటించడం లేదని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ -- ప్రశాంత్ నీల్ సినిమాలో నటించాలనే ఆశ తనకు బలంగా ఉన్నప్పటికీ, తాను ఒప్పుకున్న ఇతర సినిమాల వల్ల డేట్స్ కేటాయించడం సాధ్యపడలేదని ఆయన వివరించారు. ఈ కాల్‌షీట్ల సమస్య కారణంగానే ఇంతటి భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. 'డ్రాగన్' చిత్రంలో టోవినో ఒక పవర్‌ఫుల్ విలన్ రోల్‌లో గానీ, లేదా హీరోకి సమానమైన ఒక బలమైన పాత్రలో గానీ కనిపిస్తారని అంతా భావించారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్‌తో మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. టోవినో థామస్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంతో, ఆయన కోసం అనుకున్న ఆ పవర్‌ఫుల్ పాత్ర కోసం మరోకరిని ప్రశాంత్ నీల్ తీసుకున్నట్లు సమాచారం.